# Personality Development Program

by

Sri. Gampa Nageswara Rao garu



## ఉన్నత ప్రమాణాలతో రాణించాలి

**పుల్లడిగుంట (వట్టిచెరుకూరు):** బీటెక్ విద్యార్థులు తమ విద్యలో ఉన్నత ప్రమాణాలు పెంచుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వరరావు సూచించారు. మండలంలోని పుల్లడిగుంట మలినేని పెరుమాళ్ళు ఇంజినీరింగ్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సుల్లో సిద్ధాంతాలు, మానవత విలువలపై సోమవారం జరిగిన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఇంజినీరింగ్‌ను పక్కా ప్రణాళికతో చదువుకోవాలని చెప్పారు. డైరెక్టర్ పి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాళ్ళు అప్పారావు, శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మలినేనిలో మానవ విలువలపై సదస్సు



సదస్సులో ప్రసంగిస్తున్న నాగేశ్వరరావు, హాజరైన విద్యార్థులు

వట్టిచెరుకూరు, ఆగస్టు 28: జీవితంలో పైకి ఎదగాలంటే మానవీయ విలువలు పాటించాలని, మెరుగైన దేశాన్ని నిర్మించే యువత మెరుగైన జీవిత విధానాలను, విలువలతో కూడిన జీవన శైలిని అలవాటు చేసుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు గంపా నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని పుల్లడిగుంట మలినేని ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రొఫెషనల్ ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ అనే అంశంపై సోమవారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. 4 సంవత్సరాలు కష్టపడటం వల్ల 40 ఏళ్ళ మెరుగైన జీవితాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వారు గొప్ప విద్యార్థులుగా ఎదుగుతారన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం నాగేశ్వరరావును సన్మానించింది.

కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పాటి బండ్ల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ పెద్ది అప్పారావు, డాక్టర్ డి. శ్రీనివాసకుమార్, అకడమిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ కె కిషోర్‌బాబు, టీపీవో ఏ హేమాంబరం తదితరులు ప్రసంగించారు.